# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


### త్వరలో ప్రాజెక్టు పనులు పూర్తి చేసి

## సాగు నీరు అందిస్తాం : ఎమ్మెల్యే

**బిజినేపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త:** డిసెంబర్ 15 నాటికి మార్కండే య ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగునీ రు అందిస్తామని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అ న్నారు. శాయిన్ పల్లి శివా రులోని మార్కండేయ రిజర్వాయర్ పనులను ఎమ్మెల్యే కూచుకుల్ల రాజే ష్ రెడ్డి మంగళవారం పరి శీలించారు. ఒక ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. మార్కండేయ ప్రాజెక్టు పూర్తయితే బిజినపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందడంతోపాటు త్రాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం పచ్చగా ఉంటుందని విశ్వసించే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని అవరోధాలు ఏర్పడిన రైతుల ప్రయోజనాల విషయం లో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే తేల్చిచెప్పారు. మరోపక్క రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఉదారం గా ముందుకు వచ్చిందని ఈసీజన్లో సన్నవడ్లకు క్వింటాలకు 500 రూపాయ లు బోనస్‌గా చెల్లించి కొనుగోలు చేస్తూ రైతు పక్షపాతిగా ముందుకు సాగు తుందన్నారు. 24గంటల నిరంతరాయ నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నది, గతంలో ఉచితవిద్యుత్ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్‌ప్రభుత్వమే అన్నది చెరిగిపోని వాస్తవం అన్నారు. ఎమ్మెల్యే వెంట కొండానగేష్, గంగన మోని తిరు పతయ్య, అమృత్ రెడ్డి, మిద్దె రాములు కేటీ తిరుపతయ్య హరిచరణ్ రెడ్డి బంగారి పర్వతాలు ముక్తార్ పాషా హరీష్ రెడ్డి వీరేందర్ మెగారెడ్డి రామకృష్ణ అవంతి శంకర్ వాల్యానాయక్ దస్తగిరి గోవిందనాయక్ అమర్ నాయక్ రాంచం దర్ నాయక్ భగవంత్ గౌడ్ రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

### ప్రతి కుటుంబ వివరాలను తప్పకుండా

## నమోదు చేయాలి : ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నవంబరు 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వారి కుటుంబ వివ రాలను నమోదు చేయిం చుకున్నారు. మంగళవా రం పలు అభివృద్ధి పను ల శంకుస్థాపన కార్యక్ర మంలో భాగంగా తన సొంత గ్రామం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామానికి వెళ్ళిన ఎమ్మె ల్యేతో సర్వే అధికారులు కుటుంబ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో సర్వే చేపట్టిన అధికారులు సంయమనం పాటిస్తూ ప్రతి కుటుంబ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన సూచించారు. వివరాల నమోదు కోసం ఇళ్ల వద్దకు వచ్చే సర్వే బృందానికి ఆయన కుటుంబ సభ్యులు పూర్తిస్థాయిలో సహకరించి వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం ఎక్కడికక్కడ సర్వే లో పాల్గొనాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



కుటుంబ సర్వేలో వివరాలను నమోదు చేసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

## ఈ.వి.ఎం.లు ట్యాంపరింగ్ చేయబడవు

### నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు26 ప్రభాతవార్త:** ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలె ట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యు న్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిం దని, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.బి. వరాల్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించి ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. "ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమా నం వ్యక్తం చేయరు. కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరి గిందని అనడం సరైనదృష్టికోణం కాదు."అని ధర్మాసనం వ్యాఖ్యానించిందని, ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రి యను విశ్వసించాలని, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి, ప్రజాస్వా మ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తెలిపారు.



కలెక్టర్ బదావత్ సంతోష్

## ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతాం

### పంచాయతీ భవనానికి

### భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, నవంబరు 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో రూ.20 లక్షల తో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతుందన్నారు. గ్రామలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధానంగా రైతులు రైతు రుణ మాఫీ విషయంలో ఎలాంటి అపోహలకు పోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.20వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందన్నారు. సాంకేతిక కారణాలతో ఒకే ఇంట్లో రెండు లక్షలు రుణాలు కలిగిన వారి రుణాలు మాఫీ కాలేదన్నారు. సాంకేతిక కారణాలతో రుణాలు మాఫీ కాని వారికి ప్రభుత్వం ఈ నెలాఖరులోగా మాఫీ చేసేందుకు ప్రణాళికను రూపొందించింది అన్నారు. రెండు లక్షల పైగా ఉన్న రుణాలను ప్రభుత్వం త్వరలో మాఫీ చేస్తుందన్నారు. ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను కోరారు. అనంతరం ఇటీవల మృతి చెందిన దొబ్బల శ్రీశైలం కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, రామచంద్రయ్య, తక్కల్లపల్లి శేఖర్, అలీ, పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, హరి కిషన్, రాజశేఖర్, రమేష్ గౌడ్, నారాయణ నాయక్, కొండల్‌యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన డీఆర్‌డీఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 26 ప్రభాతవార్త:** ఎస్సీ "ఎ" వసతి గృహాన్ని డీఆర్‌డీఓ రాజేశ్వరి ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ సమీపంలో గల ఎస్సీ "ఎ" వసతి గృహాన్ని డీఆర్‌డీఓ రాజేశ్వరి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంట గదిలో ఉన్న వంట సరుకులను, కూరగాయలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచినందుకు వార్డెన్ జెట్టి శ్రీనివాసులను ప్రశం సించారు. ఇదే తరహాలో వసతి గృహ నిర్వహణ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా చెడిపోయిన, కూళ్లిపోయిన వంట సరుకులను వాడుకూడదని తెలిపారు. హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. నాణ్యత లేకుండా భోజనాలు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు ఉంటున్న గదులను శుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఆమె కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వార్డెన్ జెట్టి శ్రీనివాసులు పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఆర్‌డీఓ రాజేశ్వరి

### రైతు వేడుక

# పాలమూరు వేదిక



సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు నాగేశ్వరావు, జూపల్లి, దామోదర రాజనర్సింహ

- ప్రజాపాలన విజయోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు
- మూడు రోజులపాటు రైతుల పండుగ
- రేపటి నుంచి ప్రత్యేక కార్యాచరణ
- 30న సీఎం రేవంత్‌రెడ్డి హాజరు
- సదస్సుపై మంత్రుల సమక్షంలో సమీక్ష
- అమిస్తాపూర్ వద్ద సభా ఏర్పాట్ల పరిశీలన
- హాజరైన ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, నవంబరు 27, ప్రభాతవార్త:** పాలమూరు వేదికగా మూడు రోజులపాటు నిర్వహిం చే రైతుసదస్సుకు అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు లక్ష మంది రైతులు..ఆదర్శ రైతులతో ప్రసంగాలు..150కి పైగా స్టాళ్లు ఏర్పాటు చేసి ఆధునిక వ్యవసాయం, సాగులో వస్తున్న మా ర్పులు, అధునాతన పనిముట్లు, వంగడాలు ఇలా అనేక విషయాలపై అవగాహన కల్పించనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని భూత్పూర్ మున్సిపాలిటీ లోని అమిస్తాపూర్ వద్ద రేపటి నుంచి ఈనెల 30 వరకు రైతు సదస్సు నిర్వహించేందుకు సభా స్థలా న్ని ఇప్పటికే మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే లు యెన్నం, జి మధుసూదన్‌రెడ్డి కలెక్టర్, ఎస్పీతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. సదస్సుకు ఈనెల 30న సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సీఎం ఇలాఖాలో రైతుల సంబురాలు ఉమ్మడి పాల మూరు బిడ్డగా సీఎం హోదాలో ఇప్పటికే పలుమా ర్లు వివిధ సమావేశాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఇప్పటికే నారాయణపేట -కొడంగల్- మక్తల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అదేవిధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తి పోతల పథకం పనులు శరవేగంగా పూర్తి చేసి ఉమ్మ డి పాలమూరును సస్యశ్యామలం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ప్రతి నెలా సమీక్షించి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని కురుమూర్తి దర్శ నానికి వచ్చిన సందర్భంగా రైతులకు హామీ ఇచ్చా రు. అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీతోపాటు రూ.500బోనస్ అందజేస్తున్నా రు. అదేవిధంగా రైతుభరోసా సాయం కింద ఎకరా కు రూ.15000వేలు ఏడాదికి అతి త్వరలోనే అమ లు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

**రేపటి నుంచి వేడుకలు..**

- ఈనెల 28న ఉదయం 10 గంటలకు ఈ రైతు సదస్సు ప్రారంభమవుతుందని, ఈ మొదటి రోజు సదస్సుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రైతులు హాజరవుతారు. ఈ ప్రారంభ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారు. వీరితోపాటు ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరవుతారు.
- రెండోరోజైన 29న మహబూబ్‌నగర్ జిల్లాయేతర ప్రాంతాలనుండి రైతులు హాజరవుతారు.
- 30న రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి కనీసం లక్ష మంది రైతులు ఈ రైతు సదస్సుకు హాజరవుతారు. మొదటి రెండు రోజులు ప్రతీ రోజు 5000 మంది రైతులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. 30న సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మూడు రోజులు రైతు సదస్సు వేదికపై ఆదర్శ రైతులచే ప్రసంగాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై వివరణలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మత్స్య తదితర రంగాలకు చెందిన ఆదర్శ రైతులచే ప్రసంగాలు, విజయగాథలపై వీడియో ప్రదర్శనలు ఉండనున్నాయి. ఒక్కొక్క పంటకు సంబంధించి ఒక్కొక్క ఆదర్శ రైతును గుర్తించి వారి అనుభవాలు ఈ సదస్సులో వివరిస్తారు.

**ఏర్పాట్లు అదరాలె..**

**- రైతుస్సుపై మంత్రుల సమీక్ష**

ఈనెల 28, 29, 30తేదీల్లో మహబూబ్‌నగర్ లో నిర్వహించే రైతు పండుగ విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి పనిచేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణా రావు, దామోదర్ రాజనర్సింహాలు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ వద్ద ఈనెల 28,29,30 తేదీలలో నిర్వహించే రైతు సదస్సు ఏర్పాట్లపై మంగళవారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశానికి మంత్రులతోపాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘారెడ్డి, వాకిటి శ్రీహరి, చిట్టెం పర్ణికారెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, జి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్.పిలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందని, ముఖ్యంగా రైతు రుణమాఫీతో రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం 20వేల మంది నుండి 30వేల మంది రైతులకు లబ్ది చేకూరిందని గుర్తు చేశారు. రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ఈ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఆదర్శ రైతుల ప్రసంగాలు, ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలిపారు.

## గ్రామాలలో స్వయం ఉపాధి అభివృద్ధికి కృషి

**గద్వాల, నవంబరు 26 ప్రభాతవార్త :** గ్రామాలలో స్వయం ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన అన్నారు. మంగ ళవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యలయంలో ఏర్పా టు చేసిన గ్రామ సభలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు మరియు రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాలు రాజ్యాంగానికి పునాది ఒంటివ ని, మన దేశ అభివృద్ధికి మూలాధారమని అన్నారు. ప్రజాపాలన ప్రజా విజ యోత్సవాల ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రతి గ్రామంలో గ్రామ సభలను నిర్వహించి గత ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన పనులను, పథకాలను, సాధించిన విజయాలను ఈ గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రైతు లు, ప్రజల అభివృద్ధి కోసం ఏ పని ఉపయోగకరమో దాన్ని గుర్తించి, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేస్తాయని తెలిపారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పని చేస్తామని అన్నా రు. గ్రామాల అభివృద్ధి కోసం వర్మీ కాంపోస్టు గుంటలు, అజోలా గుంటలు, పొలం బాటలు, పశువుల కొట్టాలు, ఇంకుడు గుంటలు వంటి అనేక ఉప యోగకరమైన అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే రోజులలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితిని తగ్గించి, గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, అమలు చేయడానికి పనిచేస్తామని అన్నారు. అంతకు ముందు మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పశువుల కొట్టం ప్రారంభించి, తరువాత ఎం.పి.డి.ఓ కార్యాలయ ఆవరణంలో వర్మీ కాంపోస్టు గుంటను ప్రారంభించారు. వన మహోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, డిపిఓ శ్యామ్ సుందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎం.పి.డి.ఓ అజర్ మొహిముద్దీన్, పంచాయతీరాజ్ ఈ.ఈ దామోదర్ రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న పంచాయతీ రాజ్ కమిషనర్ సృజన

## రైతు పండుగని విజయవంతం చేయాలి

- తెలంగాణ రైతాంగం పండుగ వాతావరణంలో ఉన్నారు
- ఉమ్మడి జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నారాయణపేట టౌన్, వనపర్తి ప్రతినిధి, గద్వాల నవంబరు 26 ప్రభాతవార్త:** మంగళవారం ఢిల్లీ నుంచి పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సచివాల యం నుంచి సీ.ఎస్ శాంతికుమారితో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరి సేకరణ, ధాన్యం కొనుగోలు అంశాలపై ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి, నారాయ ణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల కలెక్టర్ బి.యం. సంతోష్, అగ్రికల్చర్ మరియు మార్కెటింగ్, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ సన్న రకం వడ్లు ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ ఎత్తున కొనుగోలుకు ప్రభుత్వం యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతులకు పూర్తిస్థాయిలో అండదండలు అందించాలని కలెక్టర్ల ను ఆదేశించారు. జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన సన్న రకాలకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2,320కి కొనుగోలు చేసి రూ.500 బోనస్ ఇస్తామని అందుకు తగిన జాగ్రత్తలు కూడా కలెక్టర్లు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దేశానికే గర్వకారణంగా తెలంగాణ రైతాంగం వరిలో అత్యంత మేలు రకమైన వడ్లను పండించిందని ముఖ్యమంత్రి రైతులను అభినందించారు. మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండగకు అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విజయవంతం చేయాలని సూచించారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులం దరి నుండి సన్నరకం వడ్లను సేకరించి, ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సన్న రకం వడ్లను సేకరించి మిల్లులకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, తేమశాతం పరిశీలించి వచ్చిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసి, మిల్లులకు తరలించడంతోపాటు రైతుల ఖాతాల్లో మూడు రోజుల్లోనే డబ్బులు, బోనస్ జమ అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలిపారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి

**జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. ప్రతి కొనుగోలు కేంద్రంలోని రైతులకు రసీదులు అందజే యాలి, జిల్లాలో ప్రతి రైతు నుండి పూర్తిస్థాయిలో సన్నరకం వడ్లను సేక రించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక అధికారులకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాల బాధ్యతలను అప్పజెప్పాలని అధికారు లను ఆదేశించారు. ప్రభుత్వం సూచనలను ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సౌకర్యా ర్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో - మిగతా4లో..

### సీఎం సీరియస్ అయినా..

# సీన్ మారలె..

- అసలేం జరుగుతోంది ?
- మాగనూర్ జెడ్పీ హైస్కూల్లో మళ్లీ ఫుడ్ పాయిజన్
- మధ్యాహ్న భోజనం వికటించి 40మంది విద్యార్థులకు అస్వస్థత..
- వారంలో రెండోసారి
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**మాగనూరు, నవంబరు 27, ప్రభాతవార్త;** నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం చేసి న విద్యార్థులు తీవ్ర అస్వ స్థతకు గురయ్యారు. వం కాయ, ఆలుగడ్డ అన్నం తిన్న తర్వాత 40మంది విద్యార్థులకు కడుపునొప్పి వాంతులు అయ్యాయి. దీంతో అస్వస్థతకు గురైన విద్యార్థులను టీచర్లు హు టాహుటిన స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులకు గురయ్యారు. 27మంది విద్యార్థులకు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం మక్తల్ ఏరియా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని నేత్ర పరిస్థితి విషమంగా మారడంతో మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు. మిగ తా 26మంది విద్యార్థులకు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. తాసిల్దార్ పర్యవేక్షణలో మధ్యాహ్న భోజనంలో ఎందుకు ఫుడ్ పాయిజన్ అయిందనే అంశంపై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. వంట చేసిన కార్మికులను, టీచర్లను పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి డిఎస్పీ లింగయ్య దాదాపుగా గంటసేపు విచారిం చారు. మాగనూర్ హై స్కూల్‌కి ఏమైందని - మిగతా4లో..



చికిత్స పొందుతున్న విద్యార్థులు

### చెరువులో పడి

## తల్లీ ఇద్దరు పిల్లలు మృతి

**వనపర్తి క్రైమ్ నవంబరు 26 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్ల చెరువులో అను మానాస్పద స్థితిలో తల్లి ఇద్దరు పిల్లలు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్సై హరి ప్రసాద్ తె లిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి పట్టణంలోని గణేష్ నగర్‌కు చెందిన నఫీ జ్ బేగం తన పిల్లలు హబీబ్, సనా బేగంలు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాల ను జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.



తాళ్ల చెరువులో పడి మృతి చెందిన తల్లి ఇద్దరు పిల్లల మృతదేహాలు

## రూ.6కోట్ల 33లక్షలతో ప్రారంభం కానున్న బీటీ రోడ్డు పనులు



బ్రిడ్జి దగ్గర పనుల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న నేతలు

**కోయిలకొండ, నవంబరు 26 ప్రభాతవార్త :** మండలంలోని గార్లపాడు గ్రామ స్టేజి నుంచి లింగుపల్లి గ్రామం వరకు రూ.6 కోట్ల 33 లక్షల బీటీ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన గ్రామ మాజీ సర్పంచ్ దస్తగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి తో కలిసి బీటీ రోడ్డు మరియు గార్లపాడు గ్రామ నూతన బ్రిడ్జి నిర్మాణం పనుల ప్రదేశాన్ని పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ సురేందర్ రెడ్డి తో కలసి పరిశీలించారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని, బీటీ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. నూతన బ్రిడ్జిని, బీటీ రోడ్డును మంజూరు చేసినందుకు పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్, ఆంజనేయులు, మాడా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 29న నాగారంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**దేవరకద్ర,నవంబరు26 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం నాగారంలో ఈనెల 29న ప్రీతి ప్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలవరకు ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్‌లోని ప్రీతిప్యూర్‌ఫౌండేషన్ అనేస్వచ్ఛంద సంస్థనాగారం గ్రామపంచాయతీ ప్రజలకు గత జూన్ నెల నుండి క్రమం తప్పకుండా ప్రతి నెలకు ఒకసారి చొప్పున అక్టోబర్ నెల వరకు 5 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. నాగారం గ్రామస్తులతో పాటు మండల ప్రజల సంపూర్ణ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చేవారు ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ శిబిరంలో చెకప్ చేసుకొని వారికి నచ్చిన ఆసుపత్రులకు వెళ్లి చికిత్స పొందవచ్చు అన్నారు. శిబిరంలో ఎటువంటి చికిత్సలు చేసుకోవాలో వైద్యులు ప్రజలకు వివరిస్తారన్నారు. ఈ శిబిరంలోని వైద్యులకు ప్రజలు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు కోరారు.

## జ్ఞానభారతి కిరణ్మయికి సేవారత్న అవార్డు




అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

**భూత్పూర్,నవంబరు26,ప్రభాతవార్త:**సామాజిక రంగం, విద్యారంగాలలో గత మూడు దశాబ్దాలుగా విశిష్టసేవలందిస్తూ వస్తున్న జ్ఞానభారతి ప్రిన్సిపాల్ ఎం కిరణ్మయికి సేవా రత్న అవార్డు దక్కింది.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఇంట లెక్చువల్ ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న 14మందికి 2024 సంత్సరానికిగాను సేవా రత్న అవార్డులు ప్రకటించింది.అవార్డులు ప్రకటించిన 14మందిలో జ్ఞానభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎం కిరణ్మయి ఒకరు కావడం హర్షిపదగ్గ అంశం.తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు లక్ష్మణ్ సతీమణి అయిన కిరణ్యాయికి 2024 ఏడాదికిగాను సేవా రత్న అవార్డు లభించినందున ట్రస్మా సభ్యులు,పలు పాఠశాలల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి.ఉమ్మడి జిల్లాలట్రస్మా కరస్పాండెంట్లు,ప్రిన్సిపాళ్ల సేవారత్న అవార్డు గ్రహీత కిరణ్మయిని అభినందించారు, కిరణ్మయి-లక్ష్మణ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి పౌరునికి సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యం



అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏవో భాను ప్రకాష్

**వనపర్తి ప్రతినిధి నవంబరు 26 ప్రభాతవార్త :**కుల,మత,జాతీ,వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమ న్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమని కలెక్టరేట్ ఏఓ భాను ప్రకాష్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అధికారులు, సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగానికి నవంబర్ 26, 1949న చట్ట సభల్లో ఆమోదం లభించిన నేపథ్యంలో ఏఓ భాను ప్రకాష్ రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయండి

### ఐఎన్‌టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ



సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌అలీ

**ఉప్పునుంతల, నవంబరు 26 ప్రభాతవార్త:** డిసెంబర్ 9 న కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా నిర్వహించే కార్యక్రమం విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి తాలుకా అధ్యక్షుడు మహబూబ్ అలీ కోరారు.జన్మదినవేడుకలతో పాటు, అచ్చంపేట పట్టణంలో జరిగే ఐఎన్‌టియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు,పార్టీ శ్రేణులు అన్ని గ్రామాల,నాయకులు,పార్టీ కార్యకర్తలతో పాటు యూత్‌కాంగ్రెస్,ఎన్ఎస్‌యుఐ,ఎస్సీ సెల్, ఎస్టి సెల్, మైనార్టీ సెల్, మహిళా నాయకురాలు, కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని విభాగాల నాయకులు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి అచ్చంపేట పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ పాష, బల్మూరు మండలం అధ్యక్షులు చందు నాయక్, ఉప్పునుంతల మండల అధ్యక్షులు మేకల రామచంద్రయ్య, నాయకులు మోలానా, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబి పౌలసమాజం నూతన కమిటీ ఎన్నిక

**మక్తల్ టౌన్, నవంబరు 26 ప్రభాత వార్త:** మక్తల్ నియోజకవర్గం పరిధిలోని క్రైస్తవ ఎంబి మక్తల్ పౌలాసమాజము ఎన్నికలు ఆదివారం నిర్వహించినట్లు ఎంబి నూతన అధ్యక్షులు రెవరెండ్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రెవరెండ్ ఇ ప్రసాద్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఎన్నకలలో భాగంగా ఎంబి పౌలసమాజం మక్తల్ లో పాత కమిటీ కాలపరిమితి ముగియడం, క్రైస్తవ ఆస్తులు అన్యాక్రాంతం అవడం లాంటి సంఘటనలు దృష్టిలో ఉంచుకుని క్రైస్తవ ఉన్నత దైవసేవకులు, కమిటీ అధికారుల ఆదేశాలతో అధ్యక్షులుగా రెవరెండ్ ఇ ప్రసాద్ ను, ఉపాధ్యక్షులు గా రేవ ఎస్ఎస్ రాజులూ, కార్యాదర్శి రేవ యేసుకుమార్, ఉప కార్యదర్శి బ్రదర్ చంద్రశేఖర్, ఖజానా దారుడు రేవ. టీ. ప్రవీణ్ కుమార్, ఉప ఖజానా దారుడు రేవ. నెహెమ్యా, సలహాదారులు డా. జయప్రసాద్, రేవ. డాక్టర్ ఆర్ఎన్ పీటర్, కరీమ్ పెద్ద ఆంధ్రయ్య, జుట్ల అంజప్ప, ఇ విజయ్, నర్వ దావీదు, సభ్యులు గున్న ప్రసాద్, బలరాం, పాస్టర్ బుజప్ప, పాస్టర్ లాజర్, పాస్టర్ సమూయేలు, పాస్టర్ యెహోను, బ్రదర్ బొమ్మన్న,పాస్టర్ పీటర్ బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## డ్రైవర్లు ట్రాఫిక్ నియమా నిబంధనలు పాటించాలి:ఎస్సై సురేష్

**అమరచింత నవంబరు 26 ప్రభాతవార్త :** వాహనాలు నడిపే ప్రతి డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని ఎస్సై, సురేష్ ఆటో డ్రైవర్లను కోరారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి డ్రైవర్ లైసెన్స్ తోపాటు వాహనాలకు సంబంధించిన పత్రాలు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆయన కోరారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. అలాగే వ్యవసాయ కూలీల పనుల కోసం ఆటోలో ఎక్కువ సంఖ్యలో కూలీలను తరలిస్తున్నారని ఆటో సంఖ్యపరంగా కూలీలను తీసుకెళ్లాలని ఆయన అన్నారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



అమరచింతలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో..



భూత్పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరచింత నవంబరు 26 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన హక్కుల వల్ల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అలాగే ఆయన వల్ల దేశంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును సాధించారని బిజెపి నాయకులు మేరువరాజు బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ అన్నారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి కట్ట దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్ల శ్రీనివాసులు ,అర్జున్ కుమార్ ,విష్ణు ,నరాల సిద్దు, మీరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**భూత్పూర్‌లో..**

**భూత్పూర్,నవంబరు 26,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ 75వ వార్షికోత్సవం,రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం భూత్పూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూత్పూర్ జాతీయ రహదారి -44కూడలిలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోరింగ్ నర్సింహులు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం ఎల్లప్ప,బజార్ పరుశురాం,గడ్డం యాదయ్య,దొబ్బలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్‌లో..**

**మక్తల్ టౌన్ నవంబరు 26 ప్రభాతవార్త:**అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తా దగ్గర 72వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని రాజ్యాంగ పీఠిక ప్రతులను చేతబట్టి ప్రదర్శించి ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రజలందరికీ న్యాయం,సమానత్వం, సౌభ్రాతృత్వం అందాలని ,సామాజికంగా ఆర్థికంగా సమానంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తన అనారోగ్య పరిస్థితిని లెక్క చేయకుండా అహోరాత్రులు శ్రమించి రాజ్యాంగాన్ని డ్రాఫ్ట్ చేశారని అంతే కాకుండా దేశ ప్రజలందికీ సమాన అవకాశాలు ఉండాలని కోరారు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బండారి, జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,బెడ్ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, పుడమి ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దింటి మల్లేష్,అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ సహాయ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి త్రిమూర్తి, కార్యవర్గ సభ్యులు కరీమ్ ఆంజనేయులు, క్రియాశీలక సభ్యులు తేజవర్ధన్, అనిల్ కుమార్, తరుణ్, అక్షయ్, ఆనంద్, రాజేష్, మహేష్, కృష్ణ, క్రాంతి కుమార్, అజయ్ తదితులు పాల్గొన్నారు.

**కొత్తకోటలో..**

**కొత్తకోట నవంబరు 26 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తకోటలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఇశ్రాయిల్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్‌జె బోయజ్, కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి ,వనపర్తి జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వామన్ గౌడు, కొత్తకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషణ్, జె. డేవిడ్ రాజ్ ,బి. నీక్సన్,గాడిల ప్రశాంత్,బాలస్వామి, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము క్రాంతి కుమార్, ముజీబ్, కొమ్ము సుజ్ఞానం, జెఆర్.కుమార్, జెకె. ప్రసాద్, వినోద్ కుమార్, రబ్బి, పద్మ నెహ్రూ, శ్రీనివాసులు,పద్మ కుమార్, కళ్యాణ్, టోనీ, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తిలో..**

**వనపర్తి టౌన్ నవంబరు 26 ప్రభాతవార్త:** దేశ ప్రజలందరికీ కుల మత ప్రాంత భేదాలు లేకుండా సమాన న్యాయం కల్పించే హక్కును ప్రసాదించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మరించుకోవాలని పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా బాబాసాహెబ్ అంబేద్కర్‌కి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా డి నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ న్యాయం సమానత్వం అందిస్తూ రూపొందించిన భారత రాజ్యాంగ కర్త డాక్టర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని స్మరించుకోవాలన్నారు. దేశంలోని పౌరులందరికీ కుల మత ప్రాంత భేదాలు లేకుండా సమాన న్యాయం కల్పించే హక్కును ప్రసాదించిన రాజ్యాంగం ఆమోదించిన రోజు నేడనీ పేర్కొన్నారు.ఈసందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వనపర్తిజిల్లా రాష్ట్రకార్యవర్గసభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బీసీ శ్రీశైలం ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, సుమిత్రమ్మ,వారణాసి కల్పన ,జిల్లా ప్రధానకార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్,ఓబిసి ప్రధానకార్యదర్శి కాటమోని కృష్ణగౌడ్ ,పట్టణ అధ్యక్షుడు మండ రాజ, ప్రధాన కార్యదర్శి పట్టణ బిజెపి రాయన్న సాగర్, నవీన్ చారి ,సోషల్ మీడియా కన్వీనర్ విజయ్, బొడ్డుపల్లి వెంకటయ్య ,బోలమని రాములు ,శివ సాగర్ పాల్గొన్నారు.




కొత్తకోట రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్న నాయకులు



బిజెపి కార్యాలయంలో ..

## ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు

**అమరచింత నవంబరు26 ప్రభాతవార్త:**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అచలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గద్వాల్ సాయిలీల డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని జీఎస్ భవనంలో మహిళలు ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక భరోసా 2500 బ్యాంక్ అకౌంట్‌లో జమచేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని ఆమె అన్నారు.అలాగే వృద్ధులకు వికలాంగులకు బీడీకార్మికులకు చేనేత కార్మికులకు ఆసరా పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆమె విమర్శించారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50,000 ఇవ్వాలని 200 యూనిట్లు 500 కే సిలిండర్ పూర్తిస్థాయిలో పథకాలు అమలుచేయాలని ఆమె డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్ల లో మహిళలపై పోలీసులు దాడులు చేయడం అన్యాయమని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆమె అన్నారు.మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహిళాసంఘం ఆధ్వర్యంలో సిద్ధమవుతామని ఆమె ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు అనంతమ్మ ,వసంత ,మాణిక్యమ్మ, శాంత, భాగ్యమ్మ ,మెర్లిన్ స్నేహలత పాల్గొన్నారు.

## డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూస్తా



ఆసుపత్రిలో మందులను పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఓ

**అమరచింత నవంబరు 26 ప్రభాతవార్త :** డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా మందుల కొరత తీరుస్తామని వనపర్తి జిల్లా డిఎంహెచ్‌ఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని త్వరలోనే డాక్టర్లను సిబ్బంది ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్‌లో మందుల నిల్వ ఏర్పాటు చేశామని అక్కడినుండి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా చేస్తామని ఆయన తెలిపారు. గర్భిణీ బాలింతలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి సంఖ్యను పెంచాలని ఆయన సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత



తహసీల్దార్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

**ఉప్పునుంతల నవంబరు 26 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల తహసిల్దార్ ప్రమీల అన్నారు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందిచే రాజ్యాంగ పరిరక్షణపట్ల ప్రతిజ్ఞను చేయించారు. స్వేచ్ఛ,సమానత్వం సౌభ్రాతృత్వాలను అందిస్తున్న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవడం గొప్ప విషయం అన్నారు. భారత పౌరులకు హక్కులను కల్పిస్తున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రమీల తో పాటు ఉప తహసీల్దార్ కేశవ్, జూనియర్ అసిస్టెంట్ అబ్రహార్, సీనియర్ అసిస్టెంట్ బాల్ రాం, సిబ్బంది రమణమ్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతలలో..** భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ మోహన్‌లాల్ తో పాటు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్ సుఖ జీవన్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు

### తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**పెబ్బేరు నవంబరు 26 ప్రభాతవార్త :**పెబ్బేరు తెలుగుదేశం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-26 తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో అవ్వడం వలన మనకు కలిగే ప్రయోజనాలు రెండు సంవత్సరాలకు రూ. 100/- చెల్లించి సభ్యత్వం తీసుకుని అకాల మరణం సంభవిస్తే మట్టిఖర్చులకు రూ 10000/- ఆర్థిక సహాయం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కుటుంబసభ్యుడు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం బారిన పడి మరణించినప్పుడు కుటుంబసభ్యులకు రూ. 5,00,000/- భీమా అందచేస్తుంది. ( గతంలో రెండులక్షల ఉండేది ) కార్యక్రమంలో పాల్గొనడమే కాని నియోజకవర్గంలో పార్టీ పునర్వైభవం కొరకు శ్రమిస్తూ నిబద్ధతతో పనిచేస్తున్న నాకు పార్టీ నిర్దేశించిన రిఫెరల్ కోడ్ టిడిపి ఆర్ఐ 20016161 ద్వారా సభ్యత్వం స్వీకరించి నన్ను ఆశీర్వదించి ప్రోత్సహించగలరు. సభ్యత్వ నమోదుకు కావలసినవి: ఓటర్ ఐడీ కార్డు, మొబైల్ నంబర్, రూ. 100/- రుసుము మాత్రమే ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు, సుబ్బయ్య గుప్తా ,అలీమ్, రాజుశెట్టి, శ్రీహరి తిరుమలేష్ ,అచల్ పాల్గొన్నారు.

## హైస్కూల్‌ను సందర్శించిన డీఈఓ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ ప్రవీణ్‌కుమార్

**భూత్పూర్,నవంబరు 26,ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ మంగళవారం భూత్పూర్ మండలం తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను డీఈఓ పరిశీలించారు.న్యాస్ పరీక్షల పరిణామాల గూర్చి పాఠశాలల ఉపాధ్యాయుల్ని అడిగి తెల్సుకున్నారు.6,9తరగతులకు నిర్వహించిన న్యాస్ పరీక్షలపై ఆరా తీశారు. విద్యార్థులకు సృజనాత్మక విద్యను భోదించేందుకు ఉపాధ్యాయులు పాటు పడాలని డీఈఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు.డీఈఓ వెంట ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్,మండల విద్యాశాఖాధికారి ఉషారాణి,క్లస్టర్ సీఆర్‌పీలు ఠాగూర్,ఇక్రమ్,నాగేంద్ర తదితరులున్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలు

**దేవరకద్ర,నవంబరు26 ప్రభాతవార్త:**దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు.అలాగేఅమృతసరోవర్ కార్యక్రమంతో పాటు రాజ్యాంగ ఆమోదదినోత్సవాన్ని కూడా స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో అధికారులు,మాజీ సర్పంచ్,మాజీవార్డు సభ్యులతో పాటు యువకులు, నాయకులు, ఉపాధ్యాయులు,అంగన్వాడీటీచర్లు, ఆశవర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితర గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అద్దె ఇవ్వడం లేదని ఎంపీడీవో కార్యాలయానికి తాళం



ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసిన ఇంటి యజమాని

**అమరచింత నవంబరు 26 ప్రభాతవార్త :** అమరచింత మండల కేంద్రంలోని అద్దె భవనంలో పాలన పనులు కొనసాగిస్తున్న ఎంపీడీవో కార్యాలయం గత ఐదు నెలలుగా అద్దె చెల్లించడం లేదని ఇంటి యజమాని మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేశారు. ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేయడంతో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఆరుబయటనే రెండు గంటలు ఉండిపోయారు. ఎంపీడీవో శ్రీనివాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకొని ఇంటి యజమానితో చర్చలు జరిపిన ఫలించడం లేకపోలేదు. ఇంటి యజమాని అద్దే డబ్బులు పూర్తిగా చెల్లించాలని లేకుంటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని ఇంటి యజమాని పెట్రోల్ బాటిల్ తో హల్ చల్ చేశారు. ఇంటి యజమానికి లక్ష ఇరవైవేలచెక్కును అందజేశామని ఎస్‌టిఓలో బిల్లు రాలేకపోవడం వల్ల ఆలస్యమైందని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

## సమాజాభివృద్ధే ధ్యేయంగా సేవలు అందిస్తాం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు26 ప్రభాతవార్త:** సమాజాభివృద్దే ధ్యేయంగా రాబోయే రోజులలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృతం చేస్తామని క్లబ్ ఇంటర్నేషనల్ వి108 ఏగవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ అన్నారు. కర్ణాటకలోని రాయచూరులో నిర్వహించిన డిస్కాన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో వినూత్న పథకాలతో క్లబ్ సేవలను విస్తృతం చేయడంతో పాటు నూతన సభ్యులతో క్లబ్‌ను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. అనేక సంవత్సరాలుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధితోపాటు పేదలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో క్లబ్ అధ్యక్షులుగా పని చేసిన ఆయన నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తు చేశారు. అనంతరం వైస్ గవర్నర్‌గాకల్మిచర్ల రమేష్, కార్యదర్శిగా లగిశెట్టి కోదండరాములు, క్యాబినెట్ ట్రెజరర్‌గా కందేకృష్ణ, రీజియన్ చైర్మన్‌లుగా చిగుళ్లపల్లి రమణకుమార్, పోల చంద్రమోళి, ఆనంద్, రాజన్న, వలకొండ చంద్రశేఖర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

## కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంట : ఎమ్మెల్యే

**ఆత్మకూరు నవంబరు 26 ప్రభాతవార్త:** మఖ్తల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా తాను అందుబాటులో ఉండి ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నానని మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు మంగళవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ కార్యకర్త పోషణ కుమార్తె మృతి చెందడంతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మృతదేహాన్ని ఈ పూలమాల విలువ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల కష్టార్జితం మూలంగానే ప్రజాప్రతినిధులు పదవులను అనుభవిస్తారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా కార్యకర్తలను ఆదుకునేందుకు ఎల్లవేళలా తాను ముందుంటారని ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ముత్రాలి తండ్రికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేసి భవిష్యత్తులో సంక్షేమ పథకాల పంపిణీలో ప్రాధాన్యం కల్పించినట్లుగా వెల్లడించారు .ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు గణేష్, వినయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి షాపు దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**కొత్తకోట నవంబరు 26 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న ప్రతి షాపులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి వ్యాపారస్తులకు ఆదేశించారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులతో మాట్లాడారు. తెలంగాణ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం మున్సిపాలిటీలో ఉన్న ప్రతి షాపు లో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని అందుకో ఒకటి షాపులోకి మరొకటి షాపుముందు భాగంలోని రోడ్ వైపు ఉంచాలని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ కేంద్రాలో రోడ్ల వైపు ఉన్న ప్రతి షాపు ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, నేరాల నివారణ, నియంత్రణను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో ప్రతి వ్యాపార సముదాయ వ్యాపారస్తులు తమ షాపుల దగ్గరసీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హెచ్చరించారు. నియమాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు పోలీసు వారికీ సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ షాపుకు కూడా పూర్తి భద్రత ఉంటుందని అన్నారు. నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**ఇటిక్యాల, నవంబరు26 ప్రభాతవార్త:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సృజన మంగళవారం వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసేందుకు ఇటిక్యాల మండల కేంద్రానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సృజనను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టేపనులపై చర్చించారు. అదేవిధంగా ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్ అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరుకాగా ఎమ్మెల్యేను ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్ శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

## గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

**ఇటిక్యాల, నవంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలలో భాగంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు మరియు రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇటికాల మండల కేంద్రానికి మంగళవారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సృజన హాజరు కానుండగా మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకొని దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో రామన్ గౌడ్. అర్చకులు. కాంగ్రెస్ నాయకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఇటిక్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇటిక్యాల, మునగాల, నక్కలపల్లి, చాగాపురం తదితర గ్రామాల కాంగ్రెస్ నాయకులు వారి గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ నుండి గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం తదితరపనులకు నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ సృజనకు కాంగ్రెస్‌నాయకులువినతి పత్రాలు సమర్పించారు..

## ఘనంగా మన ఊరు పనుల జాతర ప్రారంభం

**పెబ్బేరు నవంబరు 26 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని జనుంపల్లి గ్రామంలో మంగళవారం ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా ఉపాది హామీ పనులలో పనుల జాతర సందర్భంగా మండలంలో జనుంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీరాజ్ కమిషనర్ డాక్టర్ శ్రీనిజ పశువుల పాక కోసం కొలతలు, ముగ్గు పోయడం జరిగింది నాగేంద్రమ్మకి పశువుపాక మంజూరు చేస్తూ అట్టి పనులను మంగళవారం కమిషనర్ ప్రారంభించరు. గ్రామపంచాయతీలలో ఉపాధి పనుల ప్రారంభించబడి అదేవిధంగా మల్టీపర్పస్ వర్కర్లకు కూడా కమిషన్‌చే సన్మానం చేశారు . అదేవిధంగా ఉపాధి పనులలో భాగంగా ఉపాధి కూలికి కూడా సన్మానం చేశారు. రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా మంగళవారం అమృతసరోవర్ దగ్గర రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య, డిఆర్‌డిఓ ఉమాదేవి, మండల ప్రత్యేక అధికారి పినాగేంద్రం, డిఎల్‌పిఓ రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీవో రవీంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లయ్య, డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాసులు, ఎంపీఓ రోజ, గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మీకాంత్, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం ఏపీఓ అత్తర్ నిషాబేగం టెక్నికల్ అసిస్టెంట్లు కొంతం మహేష్, నర్సింహారెడ్డి యాదగిరి, లక్ష్మి ,పుష్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థుల మరణ మృదంగం ప్రభుత్వం చెవిన పడటం లేదా?

◆ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి క్రైమ్ నవంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల రోజుకో గురుకులంలో విద్యార్థులు అస్వస్థతకు గురై మరణిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా ఉదాసినతగా వ్యవహరించడం పట్ల మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 20 రోజులకు పైగా చికిత్స పొందుతూ నిన్ననే గురుకుల విద్యార్థిని శైలజ మరణించింది మంగళవారం మళ్లీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ ఆసుపత్రిలోచేరిన 30కిపైగా విద్యార్థులు చేరారని ఇందుకు ప్రభుత్వ పర్యవేక్షణ లోపమేసమస్యలకు కారణం అని ఆయన అన్నారు. ఏడాది కావస్తున్నా విద్యా శాఖ, హోం శాఖ, మున్సిపల్ శాఖమంత్రుల నియామకానికి దిక్కు లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి లేక దారితప్పిన గురుకుల విద్యావ్యవస్థ ప్రభుత్వంలోని అనేకశాఖల మీదపర్యవేక్షణ లేకపోవడంమూలంగానే ఇలాంటిసంఘటనలు పునరావృతంఅవుతున్నాయని ఆయన దుయ్య బట్టారు. గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆసుపత్రి పాలైన విద్యార్థులకు నాణ్యమైన చికిత్స అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల సంఘటనపై ఒక ప్రకటనలో స్పందించిన మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని విద్యార్థులకు భద్రత, తల్లితండ్రులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

## 28న నిరుద్యోగులకు జాబ్ మేళా

**గద్వాల నవంబరు 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం తరపున డైరెక్టర్, బీసీ స్టడీ సర్కిల్, గద్వాల వారి సహకారంతో ఈనెల 28న బీసీ స్టడీ సర్కిల్, గద్వాల నందు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాను వినూత్న ఫర్టిలైజర్స్ వారు (అబ్బాయిలకు మాత్రమే), ప్రథం ఫౌండేషన్ వారు (అమ్మాయిలకు మాత్రమే) ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకొని ఉండాలని ఐటిఐ నుండి ఎలక్ట్రిషన్ ఇతర వృత్తులలో శిక్షణ గలవారు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఇతర వివరాలకు 6303430789, 8309921730 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, నవంబరు 26 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి గెల్వయ్య మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తగుళ్ళ కొండలుయాదవ్ మృతదేహంపై పూలమాలలు వేసినివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉడతబాలస్వామి, శివకుమార్, ఆంజనేయులుతో పాటు తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అందరి బాధ్యత

◆ నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు
◆ ఏడాది పొడవున రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
◆ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసిన జిల్లా అధికారులు


అధికారులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు26 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే ఎంతో గొప్పదని, ఇతర దేశాలకు మన దేశ రాజ్యాంగం స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. స్వాతంత్రం అనంతరం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని, ప్రతి ఒక్కరు స్వాతంత్ర ఫలాలను అనుభవించేందుకు అండగా ఉంటుందని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగం కల్పించిన అన్ని అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్యగణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటన విశ్వాసం ధర్మం ఆరాధనల స్వాతంత్రాన్ని అంతస్తులోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చడానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈరాజ్యాంగ పరిషత్‌లో 1949 నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించు కున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలోజిల్లాఅధికారులు, కలెక్టరేట్‌కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి

**- నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 26 ప్రభాతవార్త:** మంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో (జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం) మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. డీఎస్పీ సత్యనారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి, ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణ, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్న కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. ప్రస్తుతం సమాజాన్ని అల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటిమత్తు పదార్థాలుపట్టి పీడిస్తున్నాయని, వాటికి దూరంగా ఉండేలా యువత, పెద్దలు కృషి చేయాలన్నారు. విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యంతో వెళ్తున్న క్రమంలో ఏమాత్రం పెడదారిన వెళ్ళినా వారి జీవితాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, దీనిని తల్లిదండ్రులు గుర్తించాల్సిందిగా కోరారు. మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉన్నప్పుడే నవసమాజం నిర్మాణమవుతుందని అందుకు కృషి చేయాలని కోరారు. మత్తు పదార్థాల మీద ప్రజలకు అవగహన కార్యక్రమాలు విస్తృతముగా చేపట్టాలని అధికారులకు సూచించినారు. అలాగే జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాలవాడకం నియంత్రణకుయాక్షన్ ప్లాన్ రూపొందించాలని, కళాజాత బృందాలతో గ్రామాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామాలలో ప్రజలకు వివరించేలా జిల్లా అధికారులకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, అటవీశాఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల సుందరీకరణకు ప్రభుత్వం కృషి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి


నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 26 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మండల కేంద్రాలలో అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు, పలు గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాడూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రజలకు ప్రజాపాలనఅందించేందుకు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రూ.1 కోటి 24 లక్షల నిధులతో నేడు పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అవినీతికి అతీతంగా పాలన సాగించడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండేందుకే తాను రాజకీయాలలోకి రావడం జరిగిందని ఇప్పటికే నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యారంగానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పేదలకు కూడా మెరుగైన వైద్యం అందించేందుకు మెడికల్ కళాశాలలో 550 పడకలతో ఆసుపత్రులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంలో న్యాయ వ్యవస్థ కీలకమైనది

**- కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి ఏ. శ్రీదేవి**



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జీ శ్రీదేవి

**కల్వకుర్తి, నవంబరు 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ "మై భారత్" యువజన క్రీడాల సర్వీసుల శాఖ సహకారంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జీ శ్రీదేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచనలో అంబేద్కర్ పాత్ర ఘననీయమైనది ప్రతి భారత పౌరుడు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని, రాజ్యాంగంలో న్యాయస్థానం కీలకమైనదని, ప్రజలు రాజ్యాంగనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే అనేక చట్టపరమైన శిక్షలు ఉంటాయి అని తెలిపారు. యువతపై చదువులు చదువుకుంటే ఉన్నతస్థానాలకు ఎదుగుతారని ఆమె కోరారు. అనంతరం కార్యక్రమంలో భాగంగావిద్యార్థులకు అంతక ముందు నిర్వహించిన వ్యాసరచన పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్, ప్రిన్సిపాల్ రామ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వేణు, లెక్చరర్స్ సదానందంగౌడు, రమాకాంత్, మహబూబ్ అలీ, లక్ష్మికాంత్, భీమేష్, రాజేష్, శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి

◆ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు


పెన్నంచర్ల లో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**ఆత్మకూరు నవంబరు26 ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరిధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసినటు వంటికొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు మంగళవారం రోజు ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో రైతుల పొలాల వద్ద వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సన్నరకాలకు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్‌చెల్లి స్తున్న నేపథ్యంలో ప్రభుత్వం సూచించండి నిబంధనల మేరకు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి అదనపు మొత్తాన్ని అందుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని అక్కడక్కడ కొందరు దళారులు రైతులను మోసాలకు గురి చేస్తూ వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని రైతులు మాత్రమే ఎట్టి పరిస్థితిలో నమ్మి మోసపోకూడదని ప్రభుత్వం అందిస్తు న్నటువంటి బోనస్ అందుకొని అదనపు ధరకు విక్రయించు కోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూర్‌తాహశీల్దార్ చాంద్ పాషా, మండల ఐకెపి వెంకటస్వామి తదితరులతో పాటుగా పలువురు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి : అదనపు కలెక్టర్

**కొత్తకోట నవంబరు26 ప్రభాతవార్త:** సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం కొత్తకోట, మదానాపూర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఐ.కే.పి కొనుగోలు కేంద్రాలను, కొత్తకోటలో సింగిల్ విండో ద్వారాఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్నినిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వసతి గృహాలలో పారిశుద్ధ్యంతో పాటు వంటగదులు బాగుండాలి



**గద్వాల నవంబరు 26 ప్రభాతవార్త:** వసతి గృహాలలో పారిశుద్ధం తో పాటు వంట గది, స్టోర్ రూమ్‌ల నిర్వహణ బాగుండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి/మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గద్వాలమండలంలోని పుటాన్ పల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆయన ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి గృహాలవిద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారికి మంచి ఆహారం, మెరుగైన ఆరోగ్యం, విద్య సౌకర్యం కల్పించేందుకు వసతి గృహాలలో మంచి సదుపాయాలు కల్పించాలన్నారు. వారి మానసిక అభివృద్ధికి డైట్, కాస్మోటిక్ చార్జీలను గతం కన్నా 40శాతం ఎక్కువపెంచడం జరిగింది తెలిపారు. వసతి గృహాల నిర్వాహకులు వారి పట్లనిర్లక్ష్యం వహించకుండా మంచి భోజనంతో పాటు పరిసరాలను ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ తరగతి నుండి 7 తరగతీ వరకు డైట్ ఛార్జీలు నెలకు 950 నుండి 1,330కి పెంచడం జరిగిందని, 8నుండి 10తరగతీ వరకు నెలకు 1,100 నుండి 1,540కి పెరిగాయన్నారు. అలాగే ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి విద్యార్థులకు నెలకు1,500 నుండి2,100కి పెంచడం జరిగిందని తెలిపారు. అదనంగా, విద్యార్థులు సరైన వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చూసేందుకు కాస్మోటిక్ ఛార్జీలను కూడా గణనీయంగా పెంచబడ్డాయన్నారు.

## క్షణికావేశంలో తండ్రిని చంపిన తనయుడు

**మక్తల్, నవంబరు26 ప్రభాతవార్త:** క్షణికావేశంలో కన్న తండ్రిని తనయుడే హతమార్చిన ఘటన మక్తల్ మండలంలోని దాసరి దొడ్డిలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొర్తికొండ రాములు(50) తో ఆయన తనయుడు మల్లేష్ సోమవారం రాత్రి ఇంటి విషయంలో గొడవపడ్డాడు. ఇదే సమయంలో పక్కనే ఉన్న కర్రతో తండ్రితలపై బాధడంతోరాములు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయమై సమాచారం అందుకున్న మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని రాములు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## స్థానిక ఎస్సై శేఖర్‌కు ఘన సన్మానం

**చిన్న చింతకుంట, నవంబర్ 26 ప్రభాతవార్త:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పకడ్బందీగా బందోబస్తు నిర్వహించిన స్థానిక ఎస్సై ఆర్. శేఖర్‌ను జాతరలోని వ్యాపారస్తులు, కాంగ్రెస్ పార్టీ నేతలు వేరువేరుగా మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాలను పాటిస్తూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పోలీసు సిబ్బందితో కలిసి ట్రాఫిక్ సమస్యలు రాకుండా తనవంతు విధి నిర్వహణ నిర్వహించిన ఎస్సైనిసన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జాతరలోని వ్యాపారస్తులు మోహిన్, నారాయణ, కాంగ్రెస్ నేతలు ఎస్ వెంకటేష్, మాజీ కోఆప్షన్ మహమూద్, దండు వెంకటేష్, గూడూరు శేఖర్, ప్రతాప్, ఉంద్యాల శేఖర్, ఆశీర్వాదం, ప్రవీణ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

## గోశాలకు గోవుల తరలింపు

**చిన్నచింతకుంట, నవంబరు26 ప్రభాతవార్త:** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలోని కాంచన గుహలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కల రూపేనా స్వామివారికి సమర్పించిన గోవులను మంగళవారం దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి సమక్షంలో హన్వాడ మండలం చిన్నదర్పల్లి లోని శ్రీలక్ష్మి గోశాలకు 13 గోవులను తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ ప్రతాపరెడ్డి, గోశాల పూజారి శ్రీనివాసులు ,గోశాల కాపరి నాగరాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో పాల్గొన్న క్రైస్తవులకు పురస్కారాలు

**గద్వాల నవంబరు 26 ప్రభాతవార్త :** ఈ సంవత్సరం క్రిస్మస్ పండుగ సంబరాల సందర్భంగా సామాజిక, విద్య ,వైద్య ,సాహిత్య, క్రీడ, కళా రంగాలలోసేవ కనబరిచిన ప్రతిభావంతులైన క్రైస్తవ వ్యక్తులను, క్రైస్తవ సంస్థలను తెలంగాణ ప్రభుత్వం సత్కరిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎం.పి. రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు 10సం. కు పైబడి ఉత్తమ సేవ/ ప్రతిభ కనబరిచిన వ్యక్తులను, 30 సం. పైబడి ఉత్తమ సేవ/ ప్రతిభ కనబరిచిన సంస్థల నుండి నామినేషన్లు స్వీకరిస్తుంది. కావున నామినేషన్ ఫారాలు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయం నందు వ్యక్తిగతంగా గాని లేదా వెబ్సైటు నుండి పొందవచ్చునని అన్నారు. పూర్తిచేసిన నామినేషన్ ఫారాలు డిసెంబర్5వ తేదీలోగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరములకు 7013032567 నెంబర్ ను సంప్రదించగలరని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## దేవాలయాన్ని నిర్మించాలని వినతి

**కల్వకుర్తి, నవంబరు 26 ప్రభాతవార్త:** చారకొండ మండల పరిధిలోని శిర్సనగండ్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని పునర్నిర్మించాలని గ్రామస్తులు గ్రామకార్యదర్శి నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణం కోసంఇంతకు ముందున్న సర్పంచ్ పూర్తిగా గ్రామంలోని దేవాలయాన్ని తొలగించి పునర్ నిర్మిస్తామన్నారు. కానీ నేటికీ 10నెలలు గడుస్తున్న దేవాలయ నిర్మాణ పనులు చెయ్యకపోవడం శోచనీయమని, ఏ ఉద్దేశంతో దేవాలయాన్ని తొలగించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన మాట ప్రకారం దేవాలయాన్ని నిర్మించి గ్రామ ప్రజలకు, భక్తులకు అందుబాటులో తీసుకురావాల్సిందిగా కోరారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామస్తులు కృష్ణ, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, మల్లేష్, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## వెంకన్న సన్నిధిలో వైభవంగా పుష్పయాగం

**బిజినేపల్లి, నవంబరు26 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో మంగళవారం పుష్పయాగం అత్యంత వైభవంగా జరిగింది. ప్రధానార్చకులు శ్రీమాన్ ప్రసాదాచార్యుల నేతృత్వంలో అర్చక బృందం భూదేవి, శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులకు పలు రకాల పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాల నివారణ, రాజ్యం సుభిక్షంగా ఉండాలనే సత్సంకల్పంతో కార్తీక మాసంలోవెంకటేశునికి పుష్పయాగం నిర్వహించారు. ధూపదీప నీరాజనాలు సమర్పించి, సుమధుర సుగంధాలు విరజిమ్మే పుష్పజాతులతో ఈ పుష్పకైంకర్యం కన్నుల పండువగా ప్రతి ఏటా వెంకన్న సన్నిధిలో నిర్వహిస్తారు. పండితుల వ్యాఖ్యానాలు, వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన మహిళలు పుష్పాభిషేకంలో పాల్గొన్నారు. కుచకుల్ల మనోహర్‌రెడ్డి, వసుందర దంపతుల సౌజన్యముతో ఈ పుష్పాభిషేకాన్ని దేవస్థాన యాజమాన్యం ఘనంగా నిర్వహించగా కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక సభ్యులుసందడి ప్రతాప్‌రెడ్డి, కొర్తచంద్రా రెడ్డి, గుబ్బ సత్యనారాయణ, ఆగీర్ కుమారస్వామి, దెందికృష్ణారెడ్డి, మనోహర్‌రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, నరసింహాచార్యులు, విజయ్, శ్రీనివాస్, నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌కు ఘన సన్మానం

**పెబ్బేరు నవంబరు 26 ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు మొదటిసారి వివిధ కార్యక్రమాలకు పంచాయతీరాజ్ కమిషనర్ సృజన వనపర్తి నియోజకవర్గానికి వచ్చినందుకు పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్‌కి స్వాగతం పలికారు. అలాగే వనపర్తి నియోజకవర్గ గ్రామాల అభివృద్ధి కొరకు ఎల్లవేళల మీ తోడ్పాటు ఉండాలని పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరడం జరిగింది కమిషనర్ అందుబాటులో ఉండి మాసహసయకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండలం వర్కింగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ సాగర్, డైరెక్టర్ రామన్ గౌడ్, డైరెక్టర్ మోతే రాములు, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు, బీచుపల్లి, పెబ్బేరు మండలం యువజన నాయకులు రాజేష్ పాల్గొన్నారు.

## సీఎం సీరియస్ అయినా.. సీన్ మారలె..

మొదటి పేజీ తరువాయి భాగం..

విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారంలో రెండోసారి ఫుడ్ పాయిజన్ కావడం చర్చనీయాంశంగా మారింది. అధికారుల పర్యవేక్షణలో జరిగిన కూడా ఫుడ్ పాయిజన్ కావడానికి కారణాలను అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి బయట పెట్టాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్ శాలం, ఆర్డీవో రామచందర్, మాగనూర్ కు చేరుకుని విచారించి పూర్తి స్థాయిలో నివేదిక అందజేయాలని అధికారులు సిబ్బదిని ఆదేశించారు.

**బయట తినుబండారాలు తీసుకోవడం వల్లే ఫుడ్‌పాయిజన్ : నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్**

నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం వికటించి మళ్లీ 40మంది విద్యార్థులకు అస్వస్థతకు గురైన ఘటనపై కలెక్టర్ సిక్తాట్నాయక్ స్పందించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం 22మంది విద్యార్థులు బయట 14చోట్ల బేకరీలు, వివిధ దుకాణాల నుంచి తినుబండారాలు తెచ్చుకొని తినడం వల్లే ఫుడ్ పాయిజన్ అయ్యిందని తెలిపారు. పాఠశాలలో భోజనం చేయడం వల్ల ఫుడ్ పాయిజన్ కాలేదని వివరించారు. పాత బియ్యం బస్తాలన్నీ మార్చామని తెలిపారు. గత వారం ప్రతి హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి స్టాకులను ధ్రువీకరించినట్లు తెలిపారు.

## ఆహార పదార్థాల్లో నాణ్యతాలోపం లేదు

- మహబూబ్‌నగర్ ఎస్సీ బాలికల హాస్టల్ ఘటనపై కలెక్టర్ విజయేంద్ర బోయి
- మాగనూరు జెడ్పీ పాఠశాలలోని ఆహార పదార్థాల్లో నాణ్యతా లోపం లేదని వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు26, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎస్.సి.బాలికల హాస్టల్ లో మంగళ వారం ఉదయం అల్పాహారం చట్నీలో బొద్దింక వచ్చిన ఘటన మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పందించారు. ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కృష్ణ, తహశీల్దార్ ఘన్సి రాంలు హాస్టల్‌ను సందర్శించి హాస్టల్‌లో విద్యార్థినిలతో మాట్లాడారు. హాస్టల్‌లో స్టోర్ రూం, కిచెన్, పరిశరాలను పరిశీలించిఅపరిశుభ్రంగా ఉండడం గమనించాడు. ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్‌కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టర్ కు నివేదిక అంద చేశారు.ఈ నివేదిక ననుసరించి జిల్లాకలెక్టర్ కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న కుక్‌ను తొలగించాలని, హాస్టల్ సంక్షేమ అధికారి ని బదిలీ చేయాలని సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సేకరించిన ఆహార పదార్థాలలో నాణ్యత లోపం లేదని, ఇదే విషయాన్ని స్టేట్ లేబరేటరీ, నాచారం,హైద్రాబాద్ వారు నిర్ధారణ చేశారని తెలిపారు. నారాయణపేట మాగునూరు జడ్.పి.పాఠశాలవిద్యార్థులు ఫుడ్‌పాయిజన్ జరిగి అస్వస్థతకు గురై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో ఈ నెల 21న అల్పాహారంలో పురుగు వచ్చిన ఘటనపై జిల్లా ఆహార భద్రతా అధికారులు స్టేట్ లేబ రేటరీ నాచారం,హైద్రాబాద్ కు ఆసుపత్రి నుండి పొంగల్, ఉప్మా,రవ్వ,బియ్యం,పప్పులు శాంపిల్స్ సేకరించి నాణ్యతా ప్రమాణాల పరీక్షకు పంపించడం జరిగింది.శాంపిల్స్ పరీక్షించిన స్టేట్ లేబరేటరీ,నాచారం,హైద్రాబాద్ పరీక్షించి ఎటువంటి నాణ్యతా లోపం లేదని రిపోర్ట్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 26, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పాలమూరు విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య శ్రీనివాస్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీ లో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఫార్మసీ కాలేజీ ఆడిటోరియంలో భారత రాజ్యాంగం దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకులకు ముఖ్యఅతిథిగా వీసీ హాజరై మాట్లాడారు. రాజ్యాంగం యొక్క అమలు ప్రారంభమైన రోజు,26 నవంబర్,మనకు ఒక విశేషమైన సందర్భాన్ని అందిస్తుందని,ఈ రోజు, రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, న్యాయం, మరియు స్వేచ్ఛను ఆచరించేందుకు ప్రతి భారతీయుడి బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. సమాజంలో పౌరసత్వ బాధ్యతలు నెరవేర్చాలని, భారతదేశం అభివృద్ధి చెందిన, న్యాయవంతమైన, ప్రజాస్వామ్య దేశంగా నిలబడాలని మనంప్రతిజ్ఞ చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ రిజిస్ట్రార్ ప్రొ చెన్నప్ప, ఓఎస్డీ డా మధుసూదన్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా రాజకుమార్,డా చంద్రకిరణ్, డా నూర్జహాన్, డాబషీర్ అహ్మద్ , కన్వీనర్ డా కుమారస్వామి, కో కన్వీనర్స్ డా భూమయ్య , డా విజయభాస్కర్ , డా సోమేశ్వర్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవియంలు అత్యంత సురక్షితమైనవి : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి నవంబరు26 ప్రభాతవార్త:** భారత దేశంలో ఎన్నికల నిర్వహణకు ఉపయోగిస్తున్న ఈ.వి.యంలు అత్యంత సురక్షితమైనదిగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ఆదర్శ్ సురభి నేడుఒక ప్రకటనలో తెలిపారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని పేర్కొంటూ మళ్లీ బ్యాలెట్ పేపర్లను అమల్లోకి తేవాలని కోరుతూ కొందరు వ్యక్తులు ఇటీవల సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యందాఖలు చేశారని పిల్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనంకేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు వెలువరించారని కలెక్టర్ తెలిపారు. సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, పీబీవరాల్ ఈ అంశంపై విచారణ జరిపిన అనంతరం పిటిషన్‌ను కొట్టివేస్తూ సంచలనతీర్పును వెలువరించారన్నారు. ఈ తీర్పుఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందన దానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్ని కల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.

## అంగన్వాడి భవనం మరియు హైమాక్స్ లైట్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

**మూసాపేట,నవంబరు 26 ప్రభాతవార్త:** మండలంలోని చక్రపూర్ గ్రామములో మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ గ్రామ సీనియర్ నాయకుడు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర హైమాక్స్ లైట్లను ఎమ్మెల్యే బటన్ నొక్కి ప్రారంభించారు అనంతరం అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు రూ.12 లక్షలతో అంగన్వాడి భవనానికి నిధులు కేటాయించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు యూనిఫామ్ కొరత ఉందని చెప్పడంతో రెండు రోజులో యూనిఫామ్ పాఠశాలకు పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్ర శేఖర్, స్థానిక తాసిల్దార్ రాజునాయక్, ఎంపీడీవో వెంకటయ్య, ఆర్ ఐ అరుణ్, గ్రామ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పెద్ద వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు గుర్రకొండఆంజనేయులు, సోషల్‌మీడియా అధ్యక్షులు బ్రహ్మయ్య, బోయ తిరుపతయ్య, చిన్నచంద్రయ్య, చిన్నమల్లయ్య,యాదయ్య, ఆంజనేయులుగౌడ్, మహిళలు పాల్గొన్నారు.

## రైతు పండుగని విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం వడ్లను గుర్తించి సన్న రకం వరిధాన్యాన్ని ప్రత్యేకంగా మిల్లులకు తరలించి, రైతులకు 500 రూపాయల బోనస్ వెంటనే అందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ప్రత్యేకంగా పరిశీలించి కొనుగోలు ప్రక్రియను వెంటనే చేపట్టాలని సూచించారు.

## చికిత్స పొందుతు మహిళా మృతి

**గోపాల్‌పేట నవంబరు 26 ప్రభాతవార్త:** గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామ సమీపంలో ఈ నెల 21 వ తేదీన తన తమ్ముడు బైక్ మీద వెళ్తూ బైక్ అదుపుతప్పి కింద పడి గాయాల పాలైన చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏదుల గ్రామానికి చెందిన దండు రాములు అను వ్యక్తి తన కుమార్తె దండు జ్యోతిని అల్లిపూర్ గ్రామానికి చెందిన శ్రీను అను వ్యక్తికి ఇచ్చి 8 సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు,ఈ నెల 21 వ తేదీన తన తమ్ముడు బైక్ మీద వెళ్తూ అదుపుతప్పి కింద పడి గాయాల పాలైన జ్యోతిని మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని తెలిపారు.మృతిరాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మృతురాలికి 7 సంవత్సరాల వయస్సు గల కుమారుడు ఉన్నాడని సమాచారం.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య సాధ్యం

**కల్వకుర్తి, నవంబరు26 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సౌకర్యాలతో పాటు మెరుగైన విద్య లభిస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం చారకొండ మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రానికి, తుర్కలపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా మధ్యాహ్న భోజనంతో పాటు మెరుగైన వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విధిగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి సహకరించాలన్నారు. అనంతరం తుర్కలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల, మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయాలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలరాం, సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, బ్లాక్ అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్,కేశమోని శంకర్ ,ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, అంగన్వాడి సిబ్బంది, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నేతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.రాజేష్ బాబు




పోలీసులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న అడిషనల్ ఎస్పి రాందాస్ తేజావత్







**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ గారి ఆధ్వర్యంలో జిల్లా కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించిన లా డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.రాజేష్ బాబు హాజరయ్యారు.స్వాతంత్రం అనంతరం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని, ప్రతి ఒక్కరు స్వాతంత్ర ఫలాలను అనుభవించేందుకు అండగా ఉంటుందని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగం కల్పించిన అన్ని అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్యగణతంత్ర రాజ్యంగానిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటన విశ్వాసం ధర్మంఆరాధనల స్వాతంత్రాన్నిఅంతస్తులోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చుదానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్‌లో 1949 నవంబర్ 26వతేదీనఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. భారత రాజ్యాంగ రచన సంగం అధ్యక్షుడిగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగాని రూపొందించడంలో ఎలానేని కృషి చేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీమతి పి. మోనిక ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, కుమారి ఎన్. శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, రాధాకృష్ణ బార్ ప్రెసిడెంట్, పార్వత్ రెడ్డి బార్ సెక్రటరి, న్యాయ శాఖ ఉద్యోగులు, న్యాయవాదులు, పత్రిక ప్రతినిధులు పాల్గొన్నారు.

**వనపర్తి క్రైమ్ నవంబరు26 ప్రభాతవార్త:** ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగ లక్ష్యం జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ పేర్కొన్నారు. పరాయి పాలన నుండి విముక్తి పొందిన అనంతరం స్వతంత్ర రాజ్యాంగాన్ని రూపొందించుకొని ఆమోదించి నేటికీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పోలీసు అధికారులు,సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు.భిన్నత్వంలో ఏకత్వం భారతీయ అంతః సారం కు ప్రతీక అని భారతీయ జీవన విధానం, చారిత్రక సాంస్కృతిక వారసత్వాన్ని, భారత రాజ్యాంగం ప్రతిబింబించిందని కొనియాడారు. రాజ్యాంగ మౌలిక స్వభావాలైన సర్వసత్వక సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర వంటి మౌలిక లక్షణాలతో అవకాశాలు ఆస్తులు అంతస్తులు ఆచారాలు విశ్వాసం లోనూ స్వేచ్ఛ సమానత్వం, సాంఘిక ఆర్థిక రాజకీయ విషయాలలో న్యాయం, సమాన అవకాశాలు కల్పించిందని తెలిపారు. ప్రజలందరూ రాజ్యాంగానికి బద్దులై ఉండాలని, చట్ట పరిధికి లోబడి పౌరులు ఉండాలని ఆయన సూచించారు.

**కృష్ణ,నవంబరు 26 ప్రభాతవార్త :** ముడుమల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించుటలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, నవంబర్ 26 భారత రాజ్యాంగ ఈ సందర్భంగా విద్యార్థులు, జాతీయ నాయకుల గురించి, భారత రాజ్యాంగం కోసం శ్రమించిన బాబు రాజేంద్ర ప్రసాద్, బీఆర్ అంబేద్కర్, కెయం మున్షి, మోలాన అబుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, గాంధీ, నెహ్రూ తదితరుల కృషిని వివరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి మరియు మహాత్మా జ్యోతి రావు పూలే గారి విగ్రహాలకు పూల మాలలు వేసీ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధీ శేఖర్, ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్, ఆస్మా నిషాత్, విద్యావాలంటీర్ శ్రావణి, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, తాయప్ప గౌడ్, కృష్ణయ్య,గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**పెబ్బేరు నవంబరు26 ప్రభాతవార్త:**పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగం రచించిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, విజయ్ కుమార్, చంద్రశేఖర్, రామచంద్రుడు, బి విజయ్ విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

**చిన్న చింతకుంట,నవంబరు26 ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. లాల్ కోటలోని ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో పలు విద్యా కార్యక్రమాలను చేపట్టారు. విద్యార్థులకు ప్రార్థన సమయంలో రాజ్యాంగ రక్షణ అమలు సంబంధ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.రాజ్యాంగ రక్షణ విధానమును విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన ,పాటల పోటీలను నిర్వహించడం జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వంలను అందిస్తూ రూపొందించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి75 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు.భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు . భారత రాజ్యాంగాన్ని ఎందరో మహనీయులు కలిసి రచించిన మానస రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ మొదలగువారి కృషి వల్ల భారతదేశం ప్రజాస్వామ్యకంగా సామాజిక న్యాయం, సమానత్వం అమలులోకి వచ్చాయని ఆయన తెలిపారు.రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని నవంబర్ 26వ తేదీ 1949లో ఆమోదించి 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని మండల విద్యాధికారి తెలిపారు. భావి భారత పౌరులైనటువంటి మీరు భారత రాజ్యాంగాన్ని పరిరక్షించి ,ప్రజాస్వామ్యాన్ని కాపాడి ,అందరికీ సమానత్వం కొరకు కృషి చేయాలన్నారు.అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ బహుమతులను అందజేశారు.గ్లోబల్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ ఎలక్షన్స్, మాక్ పార్లమెంటు ను విద్యార్థులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగయ్య, రాజశేఖర్‌రావు,శ్రీనివాస్,శివకుమార్,రాఘవేందర్, ఈశ్వర్,పద్మజ ,సావిత్రి, జయలక్ష్మి, సుమన సిఆర్పి జయసింహ పాల్గొన్నారు.

**గోపాల్‌పేట నవంబరు 26 ప్రభాతవార్త :** 75 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గోపాల్ పేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ఉపాధ్యాయునిలు రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు చెన్న పద్మ, విజయ, రమాదేవి,షబానా,ప్రవీణ, వీరమని,మహేశ్వరీ, లక్ష్మి పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త:** రాజ్యాంగ పరిరక్షణ మన అందరిబాధ్యతయని దాని కనుగుణంగా నడుచుకోవాలని డిఎస్పీ ఎన్.లింగయ్య అన్నారు అన్నారు.1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని, అందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని అంగీకరించిన (ఇండియన్ కన్స్టిట్యూషన్ డే ) రోజుగా జరుపుకుంటామని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, భారత రాజ్యాంగ పీఠికను పోలీస్ అధికారులు సిబ్బంది అందరు చదవడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారంకంగా ఆమోదించినందున ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది అప్పటినుంచి మనం గణతంత్ర దేశంగా మారం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఎబిసిఐ రామ్ లాల్, ఎస్సైలు శివశంకర్, నరేష్, వసంత, సునిత, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**గద్వాలనవంబరు 26 ప్రభాతవార్త:** స్థానిక నది అగ్రహారం వద్ద ఉన్న పీజీ సెంటర్ గద్వాల యందు మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం, సంవిధాన దివాస్, జాతీయ న్యాయ దినోత్సవాల కార్యక్రమమును కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఘంట కవితదేవి వచ్చారు, వారు మాట్లాడుతూ సమాజంలోని మనిషి ఎంచుకున్న అన్ని మతగ్రంథాల కన్న రాజ్యాంగ గ్రంథం గొప్పదని, అటువంటి రాజ్యాంగం ద్వారా మన హక్కులను మనం పొందవచ్చని తెలిపారు. అతిథులుగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజేందర్, డిప్యూటీలీగల్ ఎయిడ్‌డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు అరవింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా గోపీనాథ్ రాథోడ్, డా మహేందర్, గణేష్, మహమ్మద్ రఫీ, నరేష్, నవీన్ గౌడ్, ఘట్టయ, ఆంజనేయులు, లక్ష్మయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల, నవంబరు 26 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం వల్లే నేడు దేశంలో స్వేచ్ఛ సమానత్వం ఉందని పదవ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గ లపదవ బెటాలియన్ లో కమాండెంట్ ఎన్వి సాంబయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ సాంబయ్య డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిస్తూ వారి సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సిద్ధించడానికి ముఖ్యకారకులైన బిఆర్ అంబేద్కర్ తన బాల్యం నుంచి ఎన్నో కష్టాలు,అవమానాలను చవిచూశారని అక్కడితోనే ఆగిపోకుండా నిరంతరం కష్టపడి దేశం గర్వించే విధంగా న్యాయవాద వృత్తిని చేపట్టి మనకు రాజ్యాంగాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారని . గుర్తు చేశారు. అలాంటి మహనీయునికి నివాళులర్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడవడానికి భారత రాజ్యాంగమే ప్రధాన కారణమని దేశ ప్రజలు ఇంత స్వేచ్ఛగా కులమత బేధాలు లేకుండా అందరూ సమానంగా జీవించడానికి ముఖ్యమైన ఆధారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే దీనికి ముఖ్య కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్‌లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రాజ, ఆర్‌పిసింగ్, వెంకటేశ్వర్లు, రమేష్ బాబు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పాలనలో దశాబ్దాల సమస్యలకు పరిష్కారం

■ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



ప్రజల ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

**బిజినేపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలకాలంగా నెలకొన్న సమస్యలకు ఇందిరమ్మ పాలనలో పరిష్కారం అవుతున్నాయని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు.అల్లిపూర్ గ్రామంలో పలుఅభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి గ్రామీణ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చేందుకురాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంకృత నిశ్చయంతో ఉందన్నారు.విద్య,వైద్యం, సాగు నీటిపారుదల, గ్రామీణఅభివృద్ధి అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేస్తే ఆర్థిక సంక్షేమంలోఉన్న రాష్ట్రాన్ని నెమ్మదిగాగాడిలో పెడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. ఈనెల 30న పాలమూరు జిల్లా ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని అక్కడి నుండే పేదలకు ఇందిరమ్మఇల్లు, పెంచిన పింఛన్లు ప్రారంభిస్తారని, రెండు లక్షల రైతు రుణమాఫీ తో రైతాంగానికి రుణ విముక్తికలగబోతుందన్నారు. నియోజకవర్గంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రాన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద మరిన్ని నిధులతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధిని చూడబోతుందన్నారు.జిల్లా కేంద్రంలో 500 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభిస్తామని , .అల్లిపూర్ గ్రామానికి 30 లక్షలతో సిసి రోడ్లు, 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, 20 లక్షలతో ఆరోగ్యశాఖ సబ్ సెంటర్ మంజూరు కావడం పట్ల పీఏసీఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీరాములు ఎంపీడీవో కథలప్ప ఏవో నీతిరెడ్డి ఐకెపి ఎపిఎం రజిత పిఏసిఎస్ డైరెక్టర్ వెంకట్ స్వామి, మాజీ సర్పంచ్ మలిశెట్టి లక్ష్మి, చంద్రయ్య, కత్తె బాలయ్య, మాజీ సర్పంచులు అమృత్ రెడ్డి, తిరుపతయ్య, అవంతి శంకర్, బంగారి పర్వతాలు, ముక్తార్ పాషా, రామకృష్ణ, హరీష్ రెడ్డి, వీరేందర్, బాల్య నాయక్, గోవింద నాయక్, రామ్‌చందర్, అమర్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్ ఖలీల్ భగవంతుగౌడ్, మిద్దె మల్లేష్, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రాంతాల సర్వతోముఖాభివద్ధే ప్రభుత్వ ధ్యేయం

■ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నవంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మారుమూల పల్లెలను సైతం అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 12 వేల 250 కోట్లకు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని, వనపర్తి నియోజకవర్గంలో సైతం 12 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు మొదలైనట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో మంగళవారం ఆయన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించిందని గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను, నూతన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణాలను, పొలం బాటలను, రైతులకు వ్యవసాయోగ్యమైన పాంపాండ్స్, వర్మి కంపోస్ట్ ఫిట్ నిర్మాణాలను గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలను, నర్సరీ అభివృద్ధిని, చెక్ డ్యామ్ నిర్మాణం గల్లి కంట్రోల్ వాల్సు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఈఅభివృద్ధి పనులు రైతులకు గ్రామాల ప్రజలకు ఎంతోఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యేఅన్నారు.అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగంపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన చెక్ డ్యామ్‌ను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ఈఈ మల్లయ్య, డిఆర్డిఓపిడి ఉమాదేవి, వనపర్తి మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, వైస్‌చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీరఘుప్రసాద్ పెద్దమందడి ఎంపీడీవో పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

◆ గంగాపూర్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో అన్నదానం



**జడ్చర్ల, నవంబరు 26, ప్రభాతవార్త:** జడ్చర్ల మండల పరిధిలోని గంగాపూర్ శివారులోని కోడుపర్తిలో అతి పురాతన దేవాలయాల్లో ఒకటైనశివకేశవుల ఆలయాల సంరక్షకుడిగా పేరుగాంచిన శ్రీ వీరాంజనేయస్వామి సన్నిధిలోకార్తీకమాసం చివరి మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజ్ రంగ్ దళ్ గంగాపూర్ వారి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం చేసి అన్నప్రసాద వితరణ చేశారు. మన్నెం గోవర్ధన్ రెడ్డి, మన్నెం జనార్దన్ రెడ్డి, అనంత రెడ్డి, ఆర్.శ్రీనివాస్ గౌడ్, టి.శ్రీనివాస్, భజ్ రంగ్ దళ్ కార్యకర్తలు శ్రీధర్ చారి, రవిచారి, వాసుచారి, భాస్కర్, చెన్నప్ప, మహేష్ చారి, లక్ష్మణాచారి, టి.రవి, కేశవ్, నరేష్, సతీష్, భక్తవస్థల చారి, కె కృష్ణతోపాటు గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులు పెట్టవద్దు

**కల్వకుర్తి, నవంబరు 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలోని వెంకటేశ్వరకాటన్ మిల్లును మంగళవారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవిఎన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పత్తి ధరలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే సిసిఐ వారితో మాట్లాడి రైతులకు మద్దతు ధర ఇవ్వాలని సిసీఐ సిబ్బందికి కేవిఎన్‌రెడ్డి సూచించారు. ఆదే విధంగా రైతులను ఇబ్బందులు పెట్టవద్దు అని, గిట్టుబాటు ధర, ఖచ్చితమైన తూకాలు వేసి సకాలంలో డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాకు జమ అయ్యేలా చూడాలని కోరారు. అయన వెంట కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు, కల్వకుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్, కొండారెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు వేమారెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**గోపాల్‌పేట నవంబరు 26 ప్రభాతవార్త:** గోపాల్ పేట మండల కేంద్రంలోని చంద్రాయినిగడ్డ కాలనీకి చెందిన బండారి సాయమ్మ (70)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గోపాల్ పేట్ టౌన్ నాయకుల ఆధ్వర్యంలో అభయ హస్తం ద్వారా బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ టౌన్ ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగశేషి యాదవ్, వనపర్తి జిల్లాకాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ అధ్యక్షుడుకొంకి వెంకటేష్,మాజీ వైస్‌ఎంపీపీచంద్రశేఖర్,కేతపల్లి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.